

గ్రూప్-1 మెయిన్స్ హిస్టరీ

సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ


suryaapragnamagazine@gmail.com

బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు 8




# APTET నోటిఫికేషన్ -2025

జాగ్రఫీ ★ పాలిటి ★ Reasoning ★ ఎకానమి




బయాలజి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



ప్రజాస్వామ్యం -ఎన్నికలు

APPSC
TGPSC
Exams Special

# గ్రూప్-1 మెయిన్స్ : హిస్టరీ

**ఎపిపిఎస్‌సికి చెందిన సుమారు 150 ఖాళీలతో గ్రూప్ వన్ త్వరలో రానుంది. ప్రిలిమ్స్‌లో ఒకే పేపర్‌ని ఏర్పాటు చేయడం, అలానే రెండు క్వాలిఫై పేపర్లయిన ఆంగ్లం, తెలుగులను కలిపి చెరో 75కి మొత్తం 150 మార్కులకు గాను ఒకే పేపర్‌గా సర్దుబాటు చేయడం లాంటి మార్పులను గమనిస్తే, రానున్న నోటిఫి కేషన్‌లలో ముందు వరుసలో గ్రూప్ వన్ నే ఉండనుంది. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని తమ ప్రిపరేషన్ ద్వారా ముందుగానే సద్వినియోగం చేసుకోండి.**

ఇప్పుడు ఇక్కడ గ్రూప్ వన్ మెయిన్స్‌కి సంబంధించి (డిస్క్రిప్షన్)లో హిస్టరీ సబ్జక్టులో ప్రశ్న-జవాబులు ఎలా రాయాలో మోడల్ ప్రశ్న-జవాబులు ఇవ్వడం జరిగింది. ప్రజ్ఞ పాఠకులు సద్వినియోగం చేసుకోండి.

**1. సింధూ నాగరికత లక్షణాలను వివరించండి.**

ప్రపంచ నాగరికతల్లో కెల్లా అత్యంత ప్రాచీన పట్టణ నాగరికత సింధూ నాగరికత. ఈ నాగరికత 2250 బిసి నుండి 1750 బిసి మధ్య భారత ఉత్తర వాయువ్య ప్రాంతాన విలసిల్లింది. సింధూ నాగరికతా నిర్మాతలైన ద్రవిడులు ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో నివసిస్తున్నారు. సింధూ నాగరికతలో మనం చెప్పుకోవలసిన మొట్టమొదటి విశిష్ట లక్షణం పట్టణ నిర్మాణం. నేటి పట్టణాలను తలపిస్తూ అప్పటి పట్టణాలు ఖచ్చితమైన ప్రణాళికలతో నిర్మించబడ్డాయి. విశాల వీధులతో పాటు గ్రిడ్ పద్ధతిలో పట్టణాల నిర్మాణం జరిగింది. ప్రతీ పట్టణంలోనూ భూగర్భ మురుగు నీటి పారుదల సౌకర్యం ఉంది. అప్పటికే సివిల్ ఇంజనీరింగ్ ప్రతిభ ఉన్నట్లు పట్టణాల నిర్మాణం ద్వారా తెలుస్తుంది.

పట్టణ నిర్మాణంలో ముఖ్యంగా మొహంజదారోలో సింధూ వాసులు నిర్మించిన స్నానవాటిక గురించి చెప్పుకోవాలి. 11.7 మీ. పొడవు, 6.9 మీ వెడల్పు, 2.4మీ లోతు కలిగిన దీర్ఘచతురస్రాకారపు ఈ కట్టడం సింధూ వాసుల నిర్మాణ కౌశల్యానికి గీటురాయి. వేడినీటిని కూడా దీనిలో పంపే సౌకర్యం ఇందులో ఉంది. సామూహిక మత ఉత్సవాలకు స్నానవాటికను ఉపయోగించినట్లు తెలుస్తుంది.

ఇక సింధూ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. రాతియుగాలలో ఆహారం కోసం జంతువులను వేటాడిన మానవుడు సింధూ నాగరికత సమయానికి స్థిర వ్యవసాయం ప్రారంభించారు. గోధుమ, బార్లీ ప్రధానంగా పండించారు. ప్రజలలో చాలామంది పూసలనేత వస్త్రాల, ముద్రికల, ఇటుకల తయారీలో నిమగ్నం అయి ఉండేవారు.

సింధూ సమాజంలో వర్ణవ్యవస్థ లేదు. వర్గ వ్యవస్థ ఉంది. వృత్తి పనివారు, సైనికులు, పురోహితులు పేరిట వర్గాలుండేవి. ఎవరి వృత్తి వారికి దైవసమానంగా ఉండేది. కాగా సింధూ వాసులు బహుదేవతా ఆరాధకులు. ప్రధానంగా అమ్మతల్లిని సృష్టికి సంకేతంగా కొలిచారు. అమ్మతల్లి ముద్రికలు హరప్పాలో లభించటం ఇదే విషయాన్ని బలపరుస్తుంది. ఇంకా శివుడిని లింగ రూపంలో, పశుపతి రూపంలో కొలిచారు. సూర్యుడు, సర్పాలు, ఆత్మపై నమ్మకం కలిగి ఉండటం ఇవన్నీ వీరి బహుదేవతారాధనను బలపరుస్తున్నాయి.

సింధూ వాసుల కళల విషయానికొస్తే కుండలపై, ముద్రికలపై, తాయత్తులపై చిత్రకళా నైపుణ్యం బయల్పడుతుంది. తరులు, లతలు, ఫలపుష్పాలను ఎక్కువగా చిత్రించారు. క్రీస్తుపూర్వం రెండు వేల నాడే ప్రపంచ నాగరికతను తలదన్నే రీతిలో సింధూ నాగరికత విలసిల్లింది.

ఇందుకు భారతీయులుగా మనం గర్వపడాలి.

**2. సాంప్రదాయ ప్రియత్వం వల్లే సింధూ నాగరికత పతనం అయిందా ? కారణాలను కనుగొనండి.**

ప్రపంచంలోని ఏ నాగరికత అయినా కొన్ని సంవత్సరాల తరువాత కాలమనే చెక్కిలిలో కరిగిపోవాల్సిందే. కాకపోతే కరిగిపోవటానికి కారణాలు రకరకాలుగా ఉంటాయి. కొన్ని నాగరికతల పతనానికి మరికొన్ని అనాగరిక జాతుల దాడులు కారణం అయితే మన సింధూ నాగరికత పతనానికి మాత్రం బలమైన కారణంగా వారిలోని సాంప్రదాయ ప్రియత్వాన్ని చెప్పవచ్చు. అంటే ఇండస్ ప్రజలు ట్రెడిషనల్ లవర్స్.

సింధూ నాగరికత పతనానికి దారితీసిన, వారిలోని సాంప్రదాయ ప్రియత్వ లక్షణాలు చాలానే ఉన్నాయి. ఇక్కడ సాంప్రదాయ ప్రియత్వం అంటే మార్పును అంగీకరించకపోవటం. కొన్ని నియమ నిబంధనలకు లోబడి బ్రతకటం. అలాంటి వాటిని ఇపుడు గమనిద్దాం.

1)సింధూ నాగరికత ప్రధానంగా నదీలోయ నాగరికత. సాధారణంగానే నదీలోయలో జనాలు కిక్కిరిసి ఉంటారు. అక్కడి డెల్టా జరిగే వ్యవసాయం వల్ల వారు సంవృద్ధిగా ఉంటారు. ఇదొక దశ మాత్రమే. కాలగమనంలో డెల్టాలో జనాభా విపరీతంగా పెరిగి మెల్లగా మైదానాల వైపు వస్తారు. భూమిని నాగలితో దున్నుతారు. పంటలు పండిస్తారు. పట్టణాలుగా పరి ణామం చెందుతారు. ఇది నాగరికత కాలగమనంలో మారే మార్పుల దశ. కానీ మన సింధూ నాగరికత లోయల్లో కాపురం చేసింది కానీ మైదానాల విస్తరణకు ఏ మాత్రం ఇష్టపడలేదు. ఒకవేళ విస్తరణ జరగాలన్నా మైదానాలు దున్నడానికి బలమైన ఇనుప నాగళ్ళు కావాలి. మన సింధూ వాసులకి ఇనుము తెలియదు. కనుక సింధూ వాసులు మార్పుకి ప్రతికూలురు.

2)సింధూ నాగరికత సుమారుగా ఐదువేల సంవత్సరాలు నడిచింది. ఈ ఐదువేల సంవత్సరాలలో నాగరికతలోని ప్రతీ అంశం పరిపక్వత చెందుతుంది. వ్యవసాయం జరిగి మరియు దాని అనుబంధ పరిశ్రమలు పెరిగి తద్వారా జరిగిన ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి దిగుమతులు చేసుకోవటం జరుగుతుంది. ఇక్కడ జరిగే ఈ వర్తక వ్యాపారాలలో తప్పనిసరిగా రశీదులు వాడటం జరిగింది. రశీదులు అంటే లిపి భాష అని అర్థం. మరి మన సింధూ నాగరికత ఐదు వేల ఏండ్లు నడిచినప్పటికీ లిపి ఏంటో వారి భాష ఏంటో ఇంతవరకు కనుగొనబడలేదు. ఆధారాలు లభించడం లేదు. ఒక సువ్యవస్థాపితం కల నాగరికత అభివృద్ధిలో లిపి, సాహిత్యం ముఖ్యం. ఇవి సింధూలో సంస్కరించబడకపోవటం విడ్డూరం. సమకాలిన ఈజిప్టు, చైనా, మెసపటోమియా నాగరికతల లిపిని చదవగలిగారు. కానీ సింధూ లిపి సంస్కరించకపోవటం వారిలోని ప్రతికూల మార్పుని తెలియపరుస్తుంది.

3)లోహాల తయారీ క్రమ పరిణామ చరిత్రలో ఇనుము చివరగా ఆవిష్కరించటం జరిగింది. ఇనుము కనుగొనే నాటికి సింధూ నాగరికత నశింపు జరిగింది. ఇలా కాక సింధూ ప్రజలు తమ నదీలోయలను దాటుకొని మైదానాలను విస్తరించే నైపుణ్యాలను కలిగి ఉంటే తప్పనిసరిగా ఇనుమును కనుగొని ఉండేవారు. నాగళ్ళను తయారుచేసేవారు. వచ్చి పడుతున్న శత్రువులను ఇనుప ఆయుధాలతో ఎదురించి ఉండేవారు.


Great Bath of Mohenjo Daro

కనుక ఇనుము పై సింధూ ప్రజలకున్న అనాశక్తి వారి సాంప్రదాయ ప్రియత్వంను తెలియపరుస్తుంది.

4)మొహంజోదారో నగరానికి ఏడుసార్లు వరదలు వస్తే ఏడుసార్లూ తిరిగి నిర్మించారే తప్ప అక్కడి ప్రదేశాన్ని వదలలేదు. దూరంగా మైదానాలకు జరగలేదు. సింధూ నదిని వీడి బ్రతికే పరిస్థితి గురించి సింధూ వాసులు అస్సలు ఆలోచించలేదు అనే చెప్పాలి.

5)చరిత్రలో చాలాచోట్ల నాగరికులను అనాగ రికులు ఓడించిన వైనాలున్నాయి. నాగరికులు వ్యవసాయం చేస్తూ యుద్ధాలను, ఆయుధాలను, దాడు లను మరిచారు. అనాగరికులు వారు వెళ్ళిన ప్రతిచోటా మరో కొత్త అనాగరిక తెగతో యుద్ధం చేయాల్సి వచ్చేది. అందుకనే అనాగరికులు యుద్ధ ప్రియులు.

ఉదాహరణకు మనదేశం వచ్చేటప్పటికి ఆర్యులు అనాగరికులుగా యుద్ధాలు చేసుకుంటూ వచ్చారు. నాగరికులైన సింధూ వాసులను ఇనుప ఆయుధాలతో అంతమొందించారు.

**3.సింధూ నాగరికతలలో అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక అంశాలను తెలపండి?**

సాంకేతిక అంశాలు ప్రామాణికంగా లేనిదే ఏ నాగరికతా సంస్కృతులు అభివృద్ధి చెందజాలవు. మానవుడి మస్తిష్కములో జరిగిన మేథో మధనమే విజ్ఞాన శాస్త్రానికి మూలం. సింధూవాసులు పై సాంప్రదాయ ప్రియత్వం అన్న ముద్ర ఉన్నప్పటికినీ సాంకేతిక అంశాలకు సరైన పీట మాత్రం తప్పనిసరిగా వేసారని చెప్పాలి. తరచితరచి చూస్తే సింధూ సంస్కృతిలో అనేక సాంకేతిక శాస్త్రీయ అంశాలు గోచరిస్తాయి. వాటిని చూద్దాం.

**1)సివిల్ ఇంజనీరింగ్ :** సింధూ వాసుల పట్టణాల ఉన్నత పౌర జీవనం వారిలోని సివిల్ సైన్స్‌ను తెలుపుతుంది. ప్రణాళికబద్ధమైన రోడ్లు, తూర్పు, పడమరలుగా పట్టణాలు, ఉత్తర-దక్షిణాలుగా వీధులు, ప్రతీ ఎగువ పట్టణంపై నిర్మించిన కోటలు, అత్యున్నత భూగర్భ మురుగునీటి పారుదల సౌకర్యం...వీటన్నింటిని పరిశీలిస్తే సింధూ వాసుల కాలంలో ఖచ్చితమైన సివిల్ ఇంజనీరింగ్ ప్రామాణికత ఉన్నట్లుగా గమనించవచ్చు.

**2)సముద్రవ్యాపారం :** ఏదైనా ఒక నాగరికత సముద్ర వ్యాపారం చేస్తుందంటే దానికి మెరైన్ టెక్నాలజీ పరిచయం ఉన్నట్లు, అలానే లోథాల్ ఓడరేవు కూడా కృత్రిమంగా కట్టబడిన రేవు. అంటే సముద్ర దిగ్బంధనం చేసి రేవు కట్టడం. అంటే అది అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానానికి తార్కాణం. సింధూ నాగరికతలో ఇది జరిగింది. వీరు మెసపటోమియాతో అరేబియా సముద్రం గుండానే వ్యాపారం చేసారు. దీనికి ఆధారం మెసపటోమియాలోని ఉర్ పట్టణంలో దొరికిన భారతీయ వస్త్రం.

**3)లోహకార పరిజ్ఞానం :** ఒక లోహాన్ని ఇన్ని డిగ్రీల వద్ద కరిగిస్తే మనం అనుకున్న ఆకారం వస్తుంది అనేది లోహకార పరిజ్ఞానం. ఇది సింధూ ప్రజలకున్నది. కనుకనే మొహంజదారోలో లభించిన 14 సెంటీమీటర్ల నాట్యబాలిక కంచుతో తయారుచేయబడినది. ఈమె ముఖం ద్రవిడ జాతిని పోలి ఉంది. ఈమె నాట్య భంగిమలో ఉంది. ఈమెను పరిశీలిస్తే కంచు కరిగించే కళ సింధూ వాసులకు ఉందని వారు మెటలర్జికల్ ఇండస్ట్రీలో అందె వేసిన చేయి అని మాత్రం అర్థం అవుతుంది.

**4)పత్తి పంట :** ప్రపంచంలో మొట్టమొదటగా ప్రత్తిని పండించినది సింధూ వాసులే. అందుకనే సింథన్ లేదా సింథటిక్ అని పిలిచారు. నిలువు చక్రంతో బట్టను నేసి విదేశాలకు సైతం పంపించేవారు. మానవుడి సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధిలో చక్రం ప్రాధాన్యం మనకందరికీ తెలిసిందే.

**5)స్నానవాటిక :** సింధూ నాగరికతలో స్నానవాటిక నిర్మాణం అద్భుత సాంకేతిక నిర్మాణం. 39, 23 అడుగుల వైశాల్యంతో ఏనిమిది అడుగుల లోతుతో నిర్మించబడినది స్నానవాటిక. దీని నుండి మురికి నీరు బయటికి పోవటానికి, మంచినీరు లోపలికి రావటానికి ఏర్పాట్లు చేసారు. అలానే వేడినీరు ఆవిరితో శరీరాన్ని కాచుకోవటానికి హమామ్ అనే దానిని కూడా నిర్మించారు. అంటే వేడి నీటిని కూడా పంపే మార్గాలను అప్పటి సాంకేతికత అనుసరించింది. సామూహిక మత ఉత్సవాలకు స్నానవాటికను ఉపయోగించటం జరిగింది.

**6)కాల్చిన ఇటుకలు:** సింధూ సంస్కృతిలో రెండు రకాలైన దీర్ఘచతురస్రాకారపు ఇటుకలను వాడారు. ఒకటి పచ్చి ఇటుకలు, రెండవది కాల్చిన ఇటుకలు. కాల్చిన ఇటుకలను క్రీస్తుపూర్వం 2000 నాడు సింధూ వాసులు ఉపయోగించారు. ప్రతి సింధూ పట్టణంలో చాలానే ఇటుకల బట్టీలు కాలుతుండేవి. ఇటుకల తయారీ అనేది అప్పట్లో ఒక ప్రధాన పరిశ్రమ. సింధూ ఇటుకలు మెసపటోమియా నాగరికతలో నిర్మించిన సన్నార్ అనే చంద్రదేవుడి దేవాలయానికి వాడినారని చెప్పటానికి మనం గర్వపడాలి. ఇంకా లభించిన ఆభరణాలు, ముద్రికలు, దోల వీరలో దొరికిన రాగి రథం లాంటివి కూడా సింధూ సాంకేతిక ప్రతిభకు నిదర్శనాలే.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ఇండియన్ పాలిటి

# భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు**
(Fundamental Rights)

సుప్రీం కోర్టు (ఆర్టికల్ 32 కింద) మరియు హైకోర్టులు (ఆర్టికల్ 226 కింద) హేబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్టియోరరి మరియు క్వో వారంటో అనే రిట్లను జారీ చేయగలవు. ఇంకా, పార్లమెంట్ (ఆర్టికల్ 32 కింద) ఇతర కోర్టులకు కూడా ఈ రిట్లు జారీ చేసే అధికారం ఇవ్వవచ్చు. అయితే ఇప్పటివరకు అలాంటి నిబంధన చేయబడలేదు కాబట్టి, ప్రస్తుతం ఈ రిట్లు జారీ చేసే అధికారం కేవలం సుప్రీం కోర్టు మరియు హైకోర్టులకే ఉంది, ఇతర కోర్టులకు లేదు. 1950కి ముందు, కలకత్తా, బాంబే, మద్రాస్ హైకోర్టులకు మాత్రమే ఈ రిట్లు జారీ చేసే అధికారం ఉండేది. కానీ ఇప్పుడు ఆర్టికల్ 226 ద్వారా అన్ని హైకోర్టులకు ఈ రిట్లు జారీ చేసే అధికారాన్ని కల్పించారు.

ఈ రిట్లు ఇంగ్లాండ్ చట్టం నుండి తీసుకోబడ్డాయి. ఇంగ్లాండులో వీటిని 'ప్రెరొగేటివ్ రిట్లు' (Prerogative Writs) అని పిలుస్తారు. ఇవి మొదట రాజు యొక్క ప్రత్యేక హక్కుగా (ప్రెరొగేటివ్‌గా) జారీ చేయబడేవి, ఎందుకంటే రాజును "న్యాయమూర్తుల మూలం" (Fountain of Justice)గా పరిగణించేవారు. తరువాత హైకోర్టులు ప్రజల హక్కులు, స్వేచ్ఛలను కాపాడటానికి అసాధారణ పరిష్కారంగా ఈ రిట్లు జారీ చేయడం ప్రారంభించాయి.

**సుప్రీం కోర్టు , హైకోర్టు రిట్ అధికారం మధ్య తేడాలు:**


1. సుప్రీం కోర్టు రిట్లు కేవలం మూల హక్కుల అమలుకు మాత్రమే జారీ చేయగలదు. కానీ హైకోర్టు రిట్లు మూల హక్కుల అమలుకే కాక ఇతర సాధారణ చట్ట పరమైన హక్కుల అమలుకు కూడా జారీ చేయగల దు. కాబట్టి ఈ విషయంలో సుప్రీం కోర్టు అధికారం తక్కువగా,హైకోర్టు అధికారం విస్తృతంగా ఉంటుంది.
2. సుప్రీం కోర్టు రిట్లు భారతదేశం మొత్తం భూభాగంలో ఎవరిపైనా లేదా ప్రభుత్వంపైనా జారీ చేయగలదు. కానీ హైకోర్టు మాత్రం తన ప్రాంతీయ పరిధిలో ఉన్న వ్యక్తి లేదా ప్రభుత్వంపైనే రిట్లు జారీ చేయగలదు. అయితే చర్య (cause of action) తన పరిధిలో జరిగినపుడు మాత్రమే అది తన పరిధికి బయటి అధికారంపైనా రిట్ జారీ చేయవచ్చు. కాబట్టి భౌగోళిక పరిధిలో సుప్రీం కోర్టు అధికారం విస్తృతమైనది, హైకోర్టు అధికారం పరిమితమైనది.
3. ఆర్టికల్ 32 కింద లభించే పరిష్కారం తదితర మూల హక్కుగానే పరిగణించబడుతుంది. అందువల్ల సుప్రీం కోర్టు తన రిట్ అధికారాన్ని ఉపయోగించటానికి నిరాకరించలేను. కానీ ఆర్టికల్ 226 కింద హైకోర్టుకు లభించే పరిష్కారం వివేచనాధికార ఆధారితమైనది (Discretionary) కాబట్టి, అది రిట్ జారీ చేయకపోవచ్చు. ఆర్టికల్ 32 కేవలం అధికారాన్ని ఇవ్వడమే కాదు, సుప్రీం కోర్టును మూల హక్కుల రక్షకుడిగా, భరోసాదారుడిగా (Defender and Guarantor) స్థాపిస్తుంది.

**రిట్‌ల అర్థం మరియు పరిధి:**

**1. హేబియస్ కార్పస్** (Habeas Corpus) ఈ పదం లాటిన్ భాషలో to have the body of అనే అర్థం వస్తుంది, అంటే "శరీరాన్ని కోర్టు ఎదుటకు తేవాలి" అని. ఇది ఒక ఆదేశం - ఎవరైనా వ్యక్తిని అక్రమంగా నిర్బంధించినప్పుడు, కోర్టు ఆ నిర్బంధకుడికి ఆ వ్యక్తిని కోర్టు ముందు హాజరు చేయమని ఆదేశిస్తుంది. కోర్టు ఆ నిర్బంధం చట్టబద్ధమా కాదా అని విచారిస్తుంది. చట్టవిరుద్ధంగా ఉంటే, ఆ వ్యక్తిని విడుదల చేయమని ఆదేశి స్తుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు ఒక రక్షా కవచం. ఈ రిట్ ప్రజా అధికారులు మాత్రమే కాకుండా ప్రైవేట్ వ్యక్తులపై కూడా జారీ చేయవచ్చు.

అయితే ఈ క్రింది సందర్భాల్లో జారీ చేయబడదు:

- నిర్బంధం చట్టబద్ధంగా ఉన్నప్పుడు,
- శాసనసభ లేదా కోర్టు ధిక్కారానికి సంబంధించి నిర్బంధం ఉన్నప్పుడు,




- సమర్థ కోర్టు ఆదేశం ప్రకారం నిర్బంధం జరిగితే,
- నిర్బంధం కోర్టు పరిధికి బయట జరిగితే.

**2. మాండమస్** (Mandamus)

- ఈ పదం లాటిన్‌లో "We Command" అని అర్థం. ఇది కోర్టు నుండి ఒక ప్రజా అధికారి లేదా సంస్థకు జారీ చేసే ఆదేశం, అతను తన అధికారిక విధులు నిర్వర్తించడంలో విఫలమైనప్పుడు, అవి చేయమని ఆదేశిస్తుంది.
- ఇది ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు, క్రింది కోర్టులు, ట్రిబ్యునల్స్ పైన కూడా జారీ చేయవచ్చు.

మాండమస్ రిట్ ఈ సందర్భాల్లో జారీ చేయబడదు:

- ప్రైవేట్ వ్యక్తి లేదా సంస్థపై,
- చట్టపరమైన బలం లేని శాఖా ఆదేశాలను అమలు చేయడానికి,
- బాధ్యత వివేచనాధికారమైనప్పుడు,
- ఒప్పందపరమైన బాధ్యతలను అమలు చేయడానికి,
- భారత రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్‌లపై,
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై అతను న్యాయ విధుల్లో ఉన్నప్పుడు.

**3. ప్రొహిబిషన్** (Prohibition)

అర్థం "నిషేధించడం" లేదా "తప్పించడం".

- ఇది ఉన్నత కోర్టు తక్కువ కోర్టు లేదా ట్రిబ్యునల్‌కు జారీ చేసే ఆదేశం, అది తన అధికార పరిధిని దాటుతున్నప్పుడు లేదా తనకు లేని అధికారాన్ని ఉపయోగిస్తున్నప్పుడు ఆపటానికి.
- మాండమస్ "చేయమని" ఆదేశిస్తే, ప్రొహిబిషన్ "చేయకూడదని" ఆదేశిస్తుంది.
- ఇది న్యాయ మరియు అర్ధన్యాయ (quasi-judicial) సంస్థలపైనే జారీ చేయబడుతుంది.
- ఇది పాలనా (administrative) సంస్థలు, శాసన సంస్థలు లేదా ప్రైవేట్ వ్యక్తులపై జారీ చేయబడదు.

**4. సెర్టియోరరి** (Certiorari)

అర్థం "సర్టిఫై చేయమని" లేదా "తెలియ జేయమని"ధ్రువికరించు అని అర్థం. ఇది ఉన్నత కోర్టు తక్కువ కోర్టు లేదా ట్రిబ్యునల్‌కు జారీ చేస్తుంది

(1) అక్కడ నడుస్తున్న కేసును తన దగ్గరికి తీసుకోవడం కోసం, లేదా

(2) ఆ కోర్టు ఇచ్చిన ఆదేశాన్ని రద్దు చేయడం కోసం.

ఇది అధికార దాటి చేసిన చర్య, అధికార లేమి, లేదా చట్టపరమైన పొరపాట్లు ఉన్నప్పుడు జారీ చేయబడుతుంది.

- ప్రొహిబిషన్ కేవలం "నిరోధకమైనది" అయితే, సెర్టియోరరి నిరోధకంగాను, సవరణాత్మకంగాను ఉంటుంది.
- మొదట ఇది న్యాయ ,అర్ధన్యాయ సంస్థలకే వర్తించేది. కానీ 1991లో సుప్రీం కోర్టు నిర్ణయం ప్రకారం, ఇది పాలనా అధికారాలు వ్యక్తుల హక్కులను ప్రభావితం చేసినప్పుడు వారిపైనా వర్తిస్తుంది.
- అయితే ఇది కూడా శాసన సంస్థలు లేదా ప్రైవేట్ వ్యక్తులపై వర్తించదు.

**5. కో వారంటో** (Quo-Warranto)

అర్థం "ఏ అధికారంతో లేదా హక్కుతో?" అని.

- ఇది కోర్టు ఒక వ్యక్తికి జారీ చేసే ఆదేశం ు అతను ఒక ప్రజా పదవిలో చట్టబద్ధంగా ఉన్నాడా లేదా అని విచారించడానికి.
- దీని ఉద్దేశ్యం అధికార దుర్వినియోగం లేదా చట్ట విరుద్ధంగా ప్రజా పదవి ఆక్రమించడాన్ని నివారించడం.
- ఈ రిట్ స్థిరమైన, చట్టపరంగా లేదా రాజ్యాంగ పరం గా ఏర్పడిన ప్రజా పదవులకు మాత్రమే వర్తిస్తుంది.
- ఇది ఖాసా లేదా తాత్కాలిక పదవులకు వర్తించదు. ఇతర రిట్లకు భిన్నంగా, ఈ రిట్ కోసం బాధితుడు కాకుండా ఏ ఆసక్తి ఉన్న పౌరుడైనా దరఖాస్తు చేయవచ్చు.

**మాదిరి ప్రశ్నలు**

**1. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు గురించి కింది వాక్యాలలో సరైనవిని ఎంచుకోండి:**

I. ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, గౌరవం మరియు రక్షణను హామీ ఇస్తాయి.

II. భారత రాజ్యాంగంలోని 3వ భాగం (Part III)లో ఆర్టికల్స్ 12-35 లో ప్రాథమిక హక్కులు పొందుపరచబడ్డాయి.

III. ఈ హక్కులు ప్రధానంగా బ్రిటీష్ రాజ్యాంగం నుండి స్ఫూర్తి పొందాయి.

IV. డా. బి.ఆర్. అంబేద్కర్ వీటిని "రాజ్యాంగ హృదయం మరియు ఆత్మ" అన్నారు.

a) I, II, III  b) II, III, IV
c) I, II, IV  d) I, III, IV

సరైన సమాధానం: c) I, II, IV

వివరణ:

I. ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, గౌరవం మరియు చట్టపరమైన రక్షణను హామీ ఇస్తాయి.

II భారత రాజ్యాంగంలోని 3వ భాగం (Part III)లో ఆర్టికల్స్ 12-35 లో ప్రాథమిక హక్కులు పొందుపరచబడ్డాయి.

III ఈ హక్కులు ప్రధానంగా అమెరికా రాజ్యాంగం నుండి స్ఫూర్తి పొందాయి, బ్రిటీష్ రాజ్యాంగం నుండి కాదు.

IV డా. బి.ఆర్. అంబేద్కర్ వీటిని "రాజ్యాంగ హృదయం మరియు ఆత్మ" అని పేర్కొన్నారు.

**2. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు గురించి కింది వాక్యాలలో సరైనవిని ఎంచుకోండి:**

I. ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, గౌరవం మరియు రక్షణను హామీ ఇస్తాయి.

II. భారత రాజ్యాంగంలోని 3వ భాగం (Part III)లో ఆర్టికల్స్ 12-35 లో ప్రాథమిక హక్కులు పొందుపరచబడ్డాయి.

III. ఈ హక్కులు ప్రధానంగా బ్రిటీష్ రాజ్యాంగం నుండి స్ఫూర్తి పొందాయి.

IV. డా. బి.ఆర్. అంబేద్కర్ వీటిని "రాజ్యాంగ హృదయం మరియు ఆత్మ" అన్నారు.

a) I, II, III  b) II, III, IV
c) I, II, IV  d) I, III, IV

సరైన సమాధానం:c) I, II, IV

వివరణ:

I ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, గౌరవం మరియు చట్టపరమైన రక్షణను హామీ ఇస్తాయి.

II భారత రాజ్యాంగంలోని 3వ భాగం (Part III)లో ఆర్టికల్స్ 12-35 లో ప్రాథమిక హక్కులు పొందుపరచబడ్డాయి.

III ఈ హక్కులు ప్రధానంగా అమెరికా రాజ్యాంగం నుండి స్ఫూర్తి పొందాయి, బ్రిటీష్ రాజ్యాంగం నుండి కాదు.

IV డా. బి.ఆర్. అంబేద్కర్ వీటిని "రాజ్యాంగ హృదయం మరియు ఆత్మ" అని పేర్కొన్నారు.



**సత్య ఇర్గదిండ్ల**
**SATYA SIR APP**
**9177323403**

**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# APTET నోటిఫికేషన్-2025

**త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో డీఎస్సీకి అర్హత ఐన టెట్ పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. 2011కు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష రాయాల్సి రావటం, నూతనంగా డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులు, గతంలో టెట్‌లో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులతో పాటు తమ స్కోరు మెరుగు పరచు కోవాలనుకునే వారికి ప్రస్తుత టెట్ నోటిఫికేషన్ ఓ సువర్ణావకాశం, ఈ నేపథ్యంలో టెట్ 2025పరీక్ష విధానం.. సిలబస్, అర్హత మార్కులు, తదితర వివరాలు తెలుసుకుందాం..**

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 24 నుంచి ప్రారంభమైంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 23, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సుప్రీంకోర్టు తీర్పుతో 2011కు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయు లందరూ టెట్ పరీక్ష రాయాల్సి ఉండటంతో నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఇన్ సర్వీస్ టీచర్లకు సైతం టెట్ రాసేందుకు అవకాశం కల్పించారు. టెట్ పరీక్ష డిసెంబర్ 10న రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ ఫలితాలు వచ్చే ఏడాది జనవరి 19న వెలువడనున్నాయి.

ఈసారి టెట్ దరఖాస్తు ఫీజును పెంచారు. ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించాలని పేర్కొంది. అంటే ఒక అభ్యర్థి 2 పేపర్లకు పరీక్ష రాస్తే రూ. 2 వేలు పరీక్ష ఫీజుగా చెల్లించాలి. పేపర్ 1 ఏ, పేపర్ 1 బి, పేపర్ 2 ఏ, పేపర్ 2 బి మొత్తం 4 పేపర్లకు టెట్ పరీక్ష ఉంటుంది. ఎన్ని పేపర్లు రాస్తే అన్నింటికీ వేర్వేరుగా ఫీజు కట్టాలి. నోటిఫికేషన్, సమాచార బులెటిన్, పరీక్షల షెడ్యూలు, సిలబస్, అభ్యర్థులకు సూచనలు, అర్హతలు వంటి వివరాలును https://aptet. apcfss.in, http://cse. ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య వివరాలు**

- ➢ టెట్‌ను పేపర్-1ఎ, 1బి, పేపర్-2ఎ, 2బిల పేరుతో మొత్తం నాలుగు పేపర్లుగా నిర్వహించనున్నారు.
- ➢ పేపర్-1ఎ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉపాధ్యాయులుగా బోధించాలనుకునే వారు రాయాల్సిన పరీక్ష.
- ➢ పేపర్-1బి అనేది ఒకటి నుంచి 5వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేయాలనుకునే వారు రాయాల్సి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో టీచర్లకు ఈ పేపర్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా దీన్ని ప్రవేశ పెట్టారు.

**ఇలా దరఖాస్తు చేసుకోండి....**

- ❍ అర్హత గల అభ్యర్థులు మొదటగా అధికారిక వెబ్ సైట్ https://aptet.apcfss.in లోకి వెళ్లాలి.
- ❍ Payment అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మొదటగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి.
- ❍ పేమెంట్ ప్రక్రియ పూర్తి అయితే లాగిన్ ఐడీ క్రియేట్ అవుతుంది.
- ❍ ఈ లాగిన్ వివరాలతో మీ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.
- ❍ ఫొటో, సంతకంతో పాటు కావాల్సిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- ❍ సబ్మిట్ బటన్ పై నొక్కి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- ❍ ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి అప్లికేషన్ ఫారమ్‌ను పొందవచ్చు. హాల్ టికెట్ల సమయంలో అప్లికేషన్ నెంబర్ అవసరపడుతుంది.

- ➢ పేపర్-2ఎ ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్‌గా బోధించాలనుకునే వారు ఉత్తీర్ణత సాధించాల్సిన పేపర్.
- ➢ పేపర్-2బి ఆరు నుంచి 8వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా బోధించాలనుకునే వారు అర్హత సాధించాల్సి ఉంటుంది.
- ➢ లాంగ్వేజ్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు సదరు లాంగ్వేజ్ ఆప్షనల్ సబ్జెక్టుగా బ్యాచిలర్ డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియెంటల్ లాంగ్వేజ్ ఉత్తీర్ణులవ్వాలి. లేదా సంబంధిత లాంగ్వేజ్‌లో పీజీ ఉత్తీర్ణతతో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు లేదా సదరు లాంగ్వేజ్ మెథడాలజీతో బీఈడిలో ఉత్తీర్ణత తప్పనిసరి.

**పరీక్ష విధానం:**

- ➢ ఏపీ టెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. రోజుకు రెండు సెషన్లలో ఉంటుంది. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలను ఎంపిక చేశారు. రాష్ట్రం బయట ఉన్నవారి కోసం సెంటర్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు.



పరీక్ష ఫీజు: రూ.1000.

దరఖాస్తువిధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**సిలబస్, పరీక్షా విధానం**

- ➢ టెట్ పేపర్1ఎ, 1బి, పేపర్2ఎ, 2బిలను 150 మార్కులకు నిర్వహిస్తారు.
- ➢ అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది.
- ➢ ఏపీ టెట్‌లోని అన్ని పేపర్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా కనీస ఉత్తీర్ణత మార్కులు పొందాలి. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు.
- ➢ టెట్ లో మార్కులకు డీఎస్సీలో వెయిటేజ్ ఉంది. 20 శాతం మార్కులు డీఎస్సీలో యాడ్ అవుతాయి. టెట్ ,డీఎస్సీ రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.

**విభాగాలు మార్కుల వివరాలు...**

**పేపర్-1ఎ, -1బి :**

- ➢ పేపర్-1ఎ, పేపర్-1బిలను అయిదు విభాగాల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు.

**చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ:** లాంగ్వేజ్-1, లాంగ్వేజ్-2, మ్యాథమేటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో విభాగం నుండి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. లాంగ్వేజ్-1 సబ్జెక్ట్ కింద తెలుగు, ఉర్దూ, హిందీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ లాంగ్వేజ్‌లను ఎంచుకోవచ్చు.

**పేపర్-2ఎ :**

ఈ పేపర్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-1 : 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-2, ఇంగ్లీష్ : 30 ప్రశ్నలు - 30 మార్కులు, సంబంధిత సబ్జెక్ట్ : 60 ప్రశ్నలు-60 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు - 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో విభాగంగా నిర్వహించే సంబంధిత సబ్జెక్ట్ విషయంలో... మ్యాథమాటిక్స్ & సైన్స్ టీచర్స్ అభ్యర్థులు మ్యాథ్స్ & సైన్స్ విభాగాన్ని, సోషల్ టీచర్లు సోషల్ స్టడీస్ విభాగాన్ని, లాంగ్వేజ్ టీచర్లు సంబంధిత లాంగ్వేజ్‌ను ఎంచుకొని పరీక్ష రాయాలి.

**పేపర్-2బి :**

పేపర్-2బిని కూడా పేపర్-2ఎ మాదిరిగా నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. మొదటి మూడు విభాగాలు పేపర్-2ఎ లోనివే ఉంటాయి. నాలుగో విభాగంగా డిజేబిలిటీ స్పెషలైజేషన్ సబ్జెక్ట్ & పెడగాజీ ఉంటుంది. ఈ విభాగంలో 60 మార్కులకు - 60 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం నాలుగు విభాగాలు కలిపి 150 ప్రశ్నలతో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగో విభాగంలో అభ్యర్థులు తాము స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులో చదివిన సబ్జెక్ట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. అన్నిపేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2.30 గం.ల సమయం ఉంటుంది.

**అర్హతలు ....**

- ❍ టెట్ పేపర్1-ఎకు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.
- ❍ పేపర్ 1-బికు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ❍ పేపర్ 2-ఎ కు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ❍ పేపర్2-బికు 50శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలకు http://cse.ap.gov.inవెబ్‌సైట్ చూడండి.

**టెట్‌లో అర్హత సాధించాలంటే....**

టెట్‌లో అర్హతకు ఓసీ అభ్యర్థులు 60శాతం (90 మార్కులు) బీసీ అభ్యర్థులు 50శాతం (75 మార్కులు), ఎస్సీ,ఎస్టీ,పీహెచ్ అభ్యర్థులు 40శాతం (60 మార్కులు) సాధించాలి.

- ❍ డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.
- ❍ టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.
- ❍ ఇతర వివరాలు, సందేహాలకు ఈ కింది హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి.

8121947387, 8125046997, 7995649286, 7995789286, 9963069286, 6281704160

**మంచి మార్కులకు సూచనలు:**

- ❍ చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజిలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం, నాయకత్వం, గైడెన్స్, కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి.
- ❍ లాంగ్వేజ్-1లో స్కూలుస్థాయిలో తెలుగుసబ్జెక్ట్ పుస్తకాలతో పాటు తెలుగు బోధన పద్ధతులను చదవాలి.
- ❍ ఇంగ్లీష్‌లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్స్, డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ స్పీచ్, డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్, వొకాబులరీ.. మొదలైన అంశాలపై అవగాహన తో చదవాలి.
- ❍ మ్యాథమేటిక్స్& ఎన్‌విరాన్‌మెంటల్ స్టడీస్ కు పేపర్-1 లో ప్రాథమిక అంశాలపై ఒకటి నుండి అయిదో తరగతి స్థాయి వరకు, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నల క్లిష్టత ఇంటర్ స్థాయిలో ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ పేపర్‌లో సైన్స్‌తోపాటు సమకాలీన అంశాలపైనా ప్రశ్నలు ఉంటాయి.
- ❍ సైన్స్‌కు పేపర్-2 కోసం ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలుచదవాలి.
- ❍ సోషల్ స్టడీస్ ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను చదవాలి. సివిక్స్‌కు సంబంధించి తాజా అంశాలు చదవాలి.
- ❍ మెథడాలజీ విభాగంలో ప్రధానంగా బోధనా పద్ధతులు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎమ్), బోధన ఉద్దేశాలు, విలువలు, లక్ష్యాలను చదవాలి. పేపర్-1,పేపర్-2లో సిలబస్ అంశాలు ఒక్కటే అయినా, వాటి క్లిష్టత స్థాయిలో తేడా ఉంటుంది. దీన్ని గుర్తించి ప్రిపరేషన్ చేయాలి.
- ❍ గత ప్రశ్నాపత్రాలను సాధించటం ద్వారా ఏఏ అంశాలలో ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో తెలుస్తుంది. దీనికనుగుణంగా ప్రిపరేషన్ మలుచు కోవాలి.
- ❍ ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే విజయం మీదే..!

**ఏపీ టెట్ 2025 ముఖ్య తేదీలు:**

- ❍ ఏపీ టెట్ నోటిఫికేషన్ 24-10-2025.
- ❍ దరఖాస్తులు ప్రారంభం 24-10-2025
- ❍ దరఖాస్తులకు తుది గడువు 23-11-2025
- ❍ టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ 25-11-2025
- ❍ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ 03-12-2025
- ❍ టెట్ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ 10-12-2025 నుంచి రెండు సెషన్స్‌లో
- ❍ టెట్ ప్రాథమిక కీ 2-1-2026 న విడుదల చేస్తారు. ఈ కీపై అభ్యంతరాలను 9-1-2026 వరకు స్వీకరిస్తారు.
- ❍ టెట్ తుది కీని 13-1-2026 న రిలీజ్ చేస్తారు.
- ❍ 19-1-2026న టెట్ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




**1. క్రింది వాటిని జతపరచండి**

ఎ. ఆర్కిడ్ పత్రం — 1) లూయీ పాశ్చర్
బి. ఓక్ బెరడు — 2) ఫెలిస్ ఫాంటానా
సి. జంతు బాహ్యచర్మ ఉపకళాకణజాలం — 3) ల్యూవెన్ హుక్
డి. కుంటలోని నీరు — 4) రాబర్ట్ హుక్
5) రాబర్ట్ బ్రౌన్

1. ఎ-4, బి-5, సి-2, డి-3
2. ఎ-5, బి-4, సి-3, డి-1
3. ఎ-4, బి-5, సి-3, డి-2
4. ఎ-5, బి-4, సి-2, డి-3

**2. వ్యక్తిగత పరిశుభ్రత, రక్షిత మంచినీరు, మరిగించిన నీరు త్రాగటంను క్రింది ఏ వ్యాధి నివారణ పద్ధతులుగా ఉపయోగిస్తారు?**
1. స్వైన్ ఫ్లూ 2. క్షయ
3. టైఫాయిడ్, కలరా
4. గవదబిళ్ళలు, మశూచి

**3. వ్యాధి నిర్ధారణ కారణాలు, రోగ లక్షణాలు గురించి తెలిపే శాస్త్రం?**
1. ఆంత్రోపాలజీ 2. ఎంటమాలజీ
3. పెలియాంటాలజీ 4. పెథాలజీ

**4. ప్రతిరక్షకాలు లోపించిన రక్తవర్గం ఏది?**
1. 'బి' రక్తవర్గం 2. 'ఎ' రక్తవర్గం
3. 'ఎబి' రక్తవర్గం 4. 'ఓ' రక్తవర్గం

**5. మూత్రపిండాకార రక్షక కణాలను కల్గిన నిర్మాణం క్రింది కణజాలంలో కలదు?**
1. నాళికా కణజాలం
2. సంధాయక కణజాలం 3. త్వచ కణజాలం
4. నిలువ కణజాలం

**6. హాయ్! రైబోజోమ్‌ల్లో ఉత్పత్తి అయిన ప్రొటీన్లు మరియు ఇతర పదార్థాలు, నాలో కొంత మార్పుకు గురి అయిన తర్వాత ఇతర భాగాలకు సరఫరా చేయబడతాయి. ఇక్కడ నేను ఎవరు?**
1. అంతర్జీవ ద్రవ్యజాలం 2. రిక్తిక
3. కణద్రవ్యం 4. గాల్జీ సంక్లిష్టం

**7. ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాస ప్రక్రియలు ఈ సూత్రం ఆధారంగా జరుగుతాయి?**
1. బాహ్యద్రవాభిసరణ
2. అంతర ద్రవాభిసరణ 3. వ్యాపనం
4. వ్యతిరేక ద్రవాభిసరణ

**8. క్రింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?**
1. వేరుశెనగ-పత్తి 2. జీలకర్ర-పప్పుధాన్యాలు
3. చెరుకు-మిరప 4. పసుపు-సోయాబీన్


**9. క్రింది వాటిలో సరికాని జంట?**
ఎ. వరిలో కలుపు మొక్కలు - జీలుగ, తుంగ, గునుగు
బి. కూరగాయలు తోట - వంజ, ధారక, గరక
సి. మిరప, పత్తి - గోలుగుండ, బుదుతుంగ
1. ఎ,బి మరియు సి 2. ఎ మరియు బి
3. ఎ మరియు సి 4. బి మరియు సి

**10. క్రింది వాటిలో కేంద్రకయుత, కేంద్రక రహిత కణాలు వరుసగా............**
1. ఎర్రరక్త కణం, రక్తఫలకికలు
2. లింఫోసైట్స్, ఆర్‌బిసి
3. రక్తఫలకికలు, మెనోసైట్స్
4. బేసోఫిల్స్, న్యూట్రోఫిల్స్

**11. 2011 ఆర్థిక గణాంకాల ప్రకారం అత్యధికంగా పాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం?**
1. ఆంధ్రప్రదేశ్ 2. ఉత్తరప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. హర్యానా

**12. వరికి 'ఒరైజా' అని నామకరణం చేసిన వారు?**
1. నెహిమియాగ్రూ 2. ష్లీడన్
3. లిన్నేయస్ 4. కెవిలియర్ స్మిత్

**13. క్రింది వాటిని జతపరచండి :**
ఎ. అనోకా — 1. ఉప్పునీటి చేప
బి. మోసు — 2. విదేశీ బాయిలర్ కోడి
సి. అసిల్ — 3. మంచినీటి చేప
డి. మ్యాకరిల్స్ — 4. దేశీయ బాయిలర్ కోడి
5. దేశీయ లేయర్ కోడి
6. విదేశీ లేయర్ కోడి
1. ఎ-2, బి-3, సి-5, డి-1
2. ఎ-2, బి-3, సి-4, డి-2
3. ఎ-2, బి-1, సి-4, డి-3
4. ఎ-2, బి-3, సి-4, డి-1




**14. వైరస్ వల్ల కలుగుతూ ఆడ క్యూలెక్స్ దోమ ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి?**
1. చికెన్ గున్యా 2. జపనీస్ ఎన్ సెఫలైటిస్
3. డెంగ్యూ 4. ఇన్‌ఫ్లూ ఎంజాంబి

**15. పొటాటో ఆస్మిస్ ప్రయోగంలో చక్కెర ద్రావణంను పెట్రిడిష్‌లో, నీటిని బంగాళదుంప పిట్ (గుంత)లో తీసుకున్నపుడు జరిగే ప్రక్రియ.........**
1. బాహ్య ద్రవాభిసరణ
2. అంతర ద్రవాభిసరణ
3. వ్యతిరేఖ ద్రవాభిసరణ
4. వ్యాపనం

**16. మొట్టమొదటి సంయుక్త సూక్ష్మదర్శిని తయారుచేసిన శాస్త్రవేత్త ......**
1. రాబర్ట్ హుక్ 2. లీవెన్ హుక్
3. లిన్నేయస్
4. జకారియస్ జాన్సన్

**17. సజీవ కణము బయట నిర్జీవులుగా, సజీవ కణము లోపల సజీవులుగా ప్రవర్తించే నిర్మాణాలు?**
1. బాక్టీరియా 2. హెల్మింథిస్ జీవులు
3. వైరస్ 4. శిలీంద్రాలు

**18. క్రింది వాటిలో సరికాని జత, జతులు**
ఎ. దీర్ఘకాల పంట - జొన్న, కందులు
బి. అల్పకాలపంట - పెసలు, మినుములు
సి. ఖరీఫ్ - బార్లీ, ధనియాలు
డి. తటస్థ కాల పంట - పత్తి

**19. క్రింది వాటిలో నత్రజనిని నిర్మాణ సంఘటనం (స్ట్రక్చరల్ కాంపోనెంట్) గా కలిగిలేని పదార్థం?**
1. ప్రొటీన్లు 2. కార్బోహైడ్రేట్‌లు
3. కేంద్రకామ్లాలు 4. పత్రహరితం

**20. క్రిమి సిద్ధాంతను ప్రతిపాదించిన వారు?**
1. ష్లీడన్-ష్వాన్
2. యల్లా ప్రగడ సుబ్బారావు
3. లూయీ పాశ్చర్
4. లీవెన్ హుక్

**21. అల్పగాఢత గల ద్రావణంలో వృక్షకణంగాను, జంతుకణంను ఉంచగా?**
1. రెండూ మార్పు చెందవు
2. రెండు కృశించిపోతాయి.
3. వృక్షకణం పగలదు, జంతుకణం ఉబ్బి పగులును.
4. వృక్షకణం పగులుతుంది, జంతుకణం పగలదు.

**22. డయాలసిస్ యంత్రం ఈ సూత్రం ఆధారంగా పనిచేయును.**
1. బాహ్య ద్రవాభిసరణ
2. అంతర ద్రవాభిసరణ 3. వ్యాపనం
4. వ్యతిరేక ద్రవాభిసరణ

**23. క్రింది వానిలో సరికాని అంశం.....**
ఎ. కణద్రవ్యం సజాతీయ ద్రవపదార్థం
బి. కణంయొక్క పరిమాణంపైన విధులు ఆధారపడి ఉంటాయి.
సి. జీవియొక్క పరిమాణం ఆ జీవిలోని కణాల సంఖ్య మీద ఆధారపడి ఉంటుంది.
డి. ఏకకణ జీవులు మరణం లేని జీవులు
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు డి 4. ఎ,సి మరియు డి

**24. క్రింది వాటిలో సరికాని జత, జాతులు**
ఎ. ప్రోటోజోవన్‌లు - మలేరియా, కాలా అజార్
బి. శిలీంద్రం - ఆంథ్రాక్స్, ఎలిఫెంటాలసిస్
సి. బాక్టీరియా - కలరా, మలేరియా, టైఫాయిడ్
డి. వైరస్ - జలుబు, డెంగ్యూ, పోలియో
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి, డి

**25. నిశ్చితం (అసర్షన్(ఎ)) : శీతాకాలంలో యువకులు కంటే వృద్ధులు అధికంగా వణుకుతారు.**
**కారణం (రీజన్(ఆర్)) : చర్మం క్రింద అరియోలార్ కణజాలం క్రొవ్వును నిలువ చేసుకుంటుంది.**
1. ఎ మరియు ఆర్‌లు సరైనవి. ఆర్, ఎ కు సరి అయిన వివరణ
2. ఎ మరియు ఆర్‌లు సరైనవి. ఆర్, ఎ కు సరి అయిన వివరణ కాదు.
3. ఎ సరైనది ఆర్ సరైనది కాదు.
4. ఎ సరైనది కాదు ఆర్ సరి అయినది.

**జవాబులు :**
1)4, 2)3, 3)4, 4)3, 5)3, 6)4, 7)3, 8)2, 9)1, 10)2, 11)2, 12)3, 13)1, 14)2, 15)1, 16)4, 17)3, 18)3, 19)2, 20)3, 21)3, 22)3, 23)1, 24)2, 25)3



D. Sai Sree Reddy
Content Writer

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**6. ప్రకటిత వ్యయాలు (ఎక్స్‌ప్లిసిట్ కాస్ట్స్) :**

ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తిదారుడు/ సంస్థ కొనుగోలు చేసిన లేదా అద్దెకు వినియోగించిన ఉత్పత్తి సాధనాలకు చెల్లించే ద్రవ్య వ్యయాలను / ప్రతిఫలాలను 'ప్రకటిత వ్యయాలు' అంటారు.

**7. అప్రకటిత వ్యయాలు (ఇంప్లిసిట్ కాస్ట్స్) :**

ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తిదారుని సొంత వనరులను (భూమి, జీవనం, మూలధనం) లేదా సేవలను (శ్రమ) ఉపయోగించినపుడు వాటికి కూడా మార్కెట్ ధర ప్రకారం ప్రతిఫలాలను చెల్లించి ఉత్పత్తి వ్యయాల క్రింద పరిగణించాలి. ఈ వ్యయాలను 'అప్రకటిత వ్యయాలు' అంటారు.

**8. ధర విచక్షణ :**

(ప్రైస్ డిస్క్రిమినేషన్) ఒకే యాజమాన్యం కింద ఉత్పత్తి అయినటువంటి ఒకే వస్తువును వివిధ వినియోగదారులకు వివిధ ధరలకు విక్రయించడాన్ని ధర విచక్షణ అంటారు. ఏకస్వామ్యదారుడు ఈ ధర విచక్షణ పాటిస్తాడు. ఈ ధర విచక్షణ వ్యక్తుల మధ్య గాని, ప్రాంతాల మధ్య గాని ఉపయోగాన్ని బట్టి గాని చేయవచ్చు.

### ప్రాక్టీస్ బిట్స్

**1. సమతౌల్యత భావనను మొదట ఎపుడు ఉపయోగించారు?**
ఎ. 1600 బి. 1608 సి. 1610 డి. 1615

**2. సంస్థ సమతౌల్యం అంటే ఏమిటి?**
ఎ. ఒక సంస్థ గరిష్ట లాభాలు ఆర్జించే స్థితి బి. ఒక సంస్థ సామాన్య లాభాలు ఆర్జించే స్థితి
సి. ఒక సంస్థ నష్టాలు పొందే స్థితి
డి. ఒక పరిశ్రమ గరిష్టలాభాలు ఆర్జించే స్థితి.

**3. ఆర్థిక ఏజెంట్లు అంటే ఎవరు?**
ఎ. వినియోగదారులు బి. ఉత్పత్తిదారులు
సి. ప్రభుత్వం డి. పైవారందరూ

**4. సంక్షేమం ప్రధానంగా దేనిపై ఆధారపడుతుంది?**
ఎ. ప్రజల కోరికలపై బి. ప్రజల ఆదాయంపై
సి. సంపద ప్రజా పంపిణీపై డి. ఏదీకాదు

**5. వినియోగదారుని మిగులు భావనను మొదట ఎప్పుడు ఎవరు ప్రతిపాదించారు?**
ఎ. 1844-డ్యూపిట్ బి. 1850-ఎ.పి. పీగు
సి. 1861-మార్షల్ డి. 1814-హిక్స్

**6. తటస్థ సమతౌల్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినది ఎవరు?**
ఎ. మార్షల్ బి. వాల్రస్
సి. నాన్ హెయక్ డి. హిక్స్

**7. మార్షల్ సమతౌల్యాన్ని ఎన్ని రకాలుగా వర్గీకరించారు?**
ఎ. 2 బి. 3 సి. 4 డి. 5

**8. ఆర్థిక వ్యవస్థలో సమతౌల్యం అనేది ఒక ఆర్థిక చలాంకానికి సంబంధించినదైతే దానిని ఏమంటారు?**
ఎ. స్థిర సమతౌల్యం బి. అస్థిర సమతౌల్యం
సి. సమగ్ర సమతౌల్యం డి. పాక్షిక సమతౌల్యం.

**9. ఒక వస్తుసేవకు చెల్లించడానికి ఇష్టపడే ధరకు, వాస్తవంగా చెల్లించిన ధరకు గల తేడాను ఏమంటారు?**
ఎ. వినియోగదారుని వ్యయం
బి. వినియోగదారుని ఆదాయం
సి. వినియోగదారుని మిగులు
డి. వినియోగదారునినష్టం.

**జవాబులు :** 1)బి, 2)ఎ, 3)డి, 4)సి, 5)ఎ, 6)సి, 7)ఎ, 8)డి, 9)సి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత ప్రజాస్వామ్యం – ఎన్నికలు

**భారత ప్రజాస్వామ్యం - ఎన్నికలు**
(Indian Democracy - Elections)

**ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వెన్నుముక, ప్రభుత్వ నావకు చుక్కాని. పాలనా సాధానికి పునాది, మరియు శాంతి యుతంగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే వజ్రాయుధం లాంటివి. ప్రపంచ వ్యాప్తంగా 122 దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కొనసాగుతుండటాన్ని బట్టి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని అర్థంచేసుకోవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాలలో నేటికి నియంతృత్వ పాలన కొనసాగుతున్న తరుణంలో మనదేశంలో మాత్రం నిజమైన సర్వసమగ్ర ప్రజాస్వామ్యం నిరాటంకంగా కొనసాగుతూనే ఉండటం హర్షించ దగ్గ విషయం.**

మనది బ్రిటన్ తరహా ప్రజాస్వామ్యం అయినప్పటికీ రాజ్యాంగ రూపకల్పన దశలోనే సర్వ సమగ్ర ప్రజా స్వామ్య ఏర్పాటుకు గాను అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా చట్టం ముందు అందరూ సమానులే, అందరికీ సమాన అవకాశాల కల్పన, సమన్యాయ పంపిణీ, సామాజిక భద్రత, సార్వత్రిక విద్య, ఆరోగ్యం మరియు ఇతర అవకాశాల కల్పన వంటి విషయాలలో భారత దేశం నిజమైన ప్రజాస్వామ్యంగా వెలుగొందుతుండటం హర్షించదగ్గ విషయం.

ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు రాజకీయ పార్టీలు, మనదేశంలోని బహుళపార్టీ వ్యవస్థ ఒక రకంగా ప్రజాస్వామ్యం యొక్క పరిధిని మరింత పెంచడానికి దోహదపడుతున్న అంశంగా పేర్కొనవచ్చు. అయితే ప్రజా రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవడం వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతుందన్న విమర్శ ఉంది.


**భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రత్యేక లక్షణాలు:**

1. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ
2. స్వేచ్ఛాయుత ఎన్నికలు
3. కాలానుగుణ ఎన్నికల ఆధారంగా ప్రభుత్వాల మార్పు / ఏర్పాటు
4. రాజ్యాంగ బద్ధ స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్
5. బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ
6. స్వేచ్ఛాయుత న్యాయ వ్యవస్థ
7. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వాలు
8. స్వేచ్ఛాయుత మీడియా
9. ప్రభుత్వ నియంత్రణలో మిలటరీ
10. శాంతియుత పద్ధతిలో అధికార మార్పిడి

వంటి విశిష్ట లక్షణాలను కలిగి ఉండి ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

మన పొరుగున వున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక వంటి దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అస్థిరత్వాన్ని ఎదుర్కొంటుండగా మన దేశంలో మాత్రం ప్రజాస్వామ్యం సుస్థిరంగా కొనసాగుతూనే ఉన్నది. అంతేకాకుండా పశ్చిమదేశాల కంటే ఉన్నతంగా మన దేశంలో పేద, సామాన్య నిరక్షరాస్య ప్రజలు ఎన్నికల పట్ల ఆసక్తిని చూపడం మన ప్రజాస్వామ్యం గొప్పతనంగా భావించవచ్చు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా వెలుగొందు తున్న భారత ప్రజాస్వామ్యం ఏడు దశాబ్దాల కాలంలో అనేక రంగాలలో విజయవంతమయినప్పటికీ కొన్ని అంశాలలో మాత్రం విఫలమయ్యిందన్న విమర్శలు ఉన్నాయ్. ముఖ్యంగా ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రధాన ఆధారమైన ఎన్నికల వ్యవస్థ లోని లోపాలు మొత్తం ప్రజాస్వామ్యాన్నే బలహీనపరుస్తున్నాయి. ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, ధనప్రాబల్యం, హింసాకాండ, అందులోను రాజకీయ పార్టీలు నేరస్తులకు కూడా ఎన్నికలలో పోటీచేసే అవకాశం కల్పించడం వల్ల నేం మయ రాజకీయాలు నేడు ప్రజాస్వామ్యాన్ని బలహీన




పరుస్తున్నామన్న వాదన కలదు. రాజకీయ పార్టీలకు సైద్ధాంతిక నిబద్ధత లేకపోవడం, రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి ఉండకపోవడం, వ్యక్తి ఆరాధన, కుటుంబ ఆరాధన వంటి అంశాల వల్ల అంతర్గత ప్రజాస్వామ్యం లేక దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను సరైన దిశలో నడిపించలేక పోతున్నాయి.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన దేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

రాజ్యాంగంలోని XV వ విభాగంలోని నిబంధన 324 నుండి 329 (బి) వరకు గల ప్రకరణలు ఎన్నికల నిర్వహణకు సంబంధించినవి.

అదేవిధంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం - 1950, ప్రజాప్రాతినిధ్య (ఎన్నికల నిర్వహణ మరియు ఎన్నికల ఫిర్యాదు) నియమాల చట్టం - 1951, ఎన్నికల (సవరణ) చట్టం 2003 వంటి అనేక చట్టాలతో పాటు ఎన్నికల వ్యవస్థ సమర్ధవంతంగా ఎన్నికలను నిర్వహించ డానికి గాను వివిధ కమిటీలను (సంయుక్త పార్లమెంటరీ కమిటీ, తార్కుండే కమిటీ, దినేష్ గోస్వామి కమిటి) కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

రాజ్యాంగంలోని నిబంధన 324 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్సభ, రాజ్యసభ, రాష్ట్ర విధానసభ, విధాన పరిషత్లకు సంబంధించిన ఎన్నికలను నిర్వహించుటం, పర్యవేక్షించటం, ఎన్నికలకు సంబంధిం చిన ఆదేశాలను జారీచేసే అధికారాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వటం జరిగింది. ఎన్నికల కమీషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల తేదీలను, ఎన్నికల నియమావళిని, ప్రకటించడం, ఓటర్ల జాబితాను తయారు చేయడం, రాజకీయ పార్టీలకు గుర్తింపునివ్వటంతోపాటు ఎన్నికల ఫలితాలను ప్రకటించడం వరకు అన్ని దశలలో పూర్తిస్థాయి అధికారాలను కలిగి ఉండును. ఎన్నికల సంఘానికి నిర్దిష్టమైన అధికార యంత్రాంగం లేనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటుంది. రాజుల కాలంలో ప్రజలకు కావాల్సింది రాజులే నిర్ణయించేవారు కాని ఆధునిక కాలంలో ప్రజలే పాలకులుగా ఉన్నారు. భారత దేశం లాంటి ప్రాతినిధ్య ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికలు ప్రజల్లో రాజకీయ, సాంఘీక చైతన్యాన్ని పెంచి ప్రజాభిప్రాయాన్ని న్యాయచట్టంలో ఇమడ్చడమే కాకుండా పాలకులు ఎవరన్నది అంతిమంగా నిర్ణయిస్తాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతమవ్వాలంటే ప్రజాస్వామ్య ప్రక్రియకు ప్రాణాధారమైన ఎన్నికల వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉండాలి. అయితే మన ఎన్నికల వ్యవస్థలోని కొన్ని లోపాలున్నాయి.

**లోపాలు**

1. ఎన్నికలలో సాధారణ మెజారిటీ పద్ధతిని అనుసరించడం, బ్రిటీష్ వారి నుండి పొందిన ఈ విధానంలో పోలైన ఓట్లలో అత్యధిక ఓట్లను పొందిన వ్యక్తిని గెలిచినట్లుగా పరిగణించడం జరుగుతుంది.

ఉదాహరణకి మొత్తం ఓట్లలో పోలైన ఓట్లు 60 శాతం ఉంటే నలుగురు అభ్యర్థులు ఓట్లను పంచు కొన్నట్లయితే (20% 15% 16% 9%) 20 శాతం ఓట్లు పొందిన అభ్యర్థి గెలుపొందటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే అంశం. ఇందులో 20 శాతం మంది అనుకూలంగా, 80శాతం మంది వ్యతి రేకంగా ఉన్నా అభ్యర్థి గెలుపొందటం చర్చనీయ అంశంగా మారుతున్నది. అంతేకాకుండా రాజకీయ పార్టీలు కూడా తక్కువ శాతం ఓట్లతో ఎక్కువ శాతం సీట్లను పొందటం ప్రతి ఎన్నికల్లోను కనపడుతున్నది.

ఉదాహరణకి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 28.35 శాతం ఓట్లతో 114 సీట్లను పొందగా బి.జె.పి మాత్రం 23.75 శాతం ఓట్లతో 182 సీట్లను పొందటం ఆశ్చర్యాన్ని కలిగించే అంశం.

2.ఎన్నికల్లో ధన ప్రభావం ఎక్కువగా ఉండటం, ప్రతి రాజకీయ పార్టీ గెలుపే పరమావాదిగా గెలిచే శక్తి వున్న వారికి టికె వారికి టికెట్లను ఇవ్వటం జరుగుతున్నది అదే విధంగా రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి అవసరమైన నగదు వనరుల కోసం ప్రైవేట్ సంస్థలు, కంపెనీల నుండి డొనేషన్ ను పొందటం, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా సంస్థలు, కంపెనీలకు సహాయపడటం సర్వసాధారణ అంశంగా మారుతున్నది.

3.ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వ హణకు గాను ప్రత్యేకమైన యంత్రాంగం లేకపోవడం వల్ల తప్పనిసరిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికా యంత్రాంగాన్ని వినియో గించుకోవాల్సి రావడం వల్ల సాధారణంగానే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం లేకపోలేదు.

4.ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకోవడం, రిగ్గింగ్ బూత్ల అక్రమణ, ఎన్నికల సిబ్బందిపై దౌర్జన్యాలు వంటివి ఏదో ఒక చోట జరుగుతూనే ఉంటున్నాయి.

5. ఓటర్ల బలహీనతను ఆసరాగా చేసుకొని వారిని ఆకర్షించేందుకు జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టడం, అదేవిధంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువుల సరఫరా వంటి చర్యలకు పాల్పడటం.

6.స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ఎన్నికల నిర్వహణ కష్ట తరంగా ఉండటం మరో సమస్య.



**Dr. P. Harish,**
**Director**
**Perfect Academy, Hyderabad.**

## ఇంటలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ (ACIO) గ్రేడ్ 2 పోస్టుల భర్తీ

కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన ఇంటలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ (ACIO) గ్రేడ్ 2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 258 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషనల్ టెక్నాలజీ పోస్టులు 90, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పోస్టులు 168 వరకు ఉన్నాయి. అన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 11 , 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, పీజీ ఉత్తీర్ణతతో పాటు 2023, 2024, 2025 గేట్ పరీక్షలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో అర్హత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి సెప్టెంబర్ 28, 2025 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్ళు, ఓబీసీలకు మూడేళ్లు వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

గేట్ స్కోర్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, గేట్ స్కోర్‌ల ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఖాళీల సంఖ్యకు 10 రెట్లు చొప్పున దరఖాస్తులు వస్తే నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ, నైపుణ్య పరీక్ష ఢిల్లీలో జరుగుతుంది. ఎంపికైన వారికి నెలకు రూ.44,900 నుంచి రూ.1,42,400 వరకు జీతంగా చెల్లిస్తారు. దరఖాస్తు ఫీజు కింద యూఆర్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.200, మహిళలు ఇతర కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు రూ.100 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

**ఎంపిక విధానం..**

మొత్తం పరీక్ష 1175 మార్కులకు ఉంటుంది. ఇందులో గేట్ స్కోర్‌కు 750 మార్కులు కేటాయిస్తారు, స్కిల్ టెస్ట్‌కు 250 మార్కులు, ఇంటర్వ్యూకు 175 మార్కులు ఉంటాయి. ఇతర వివరాలకు https://www.mha.gov.in/en చూడండి.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ




## భారతదేశం ఖనిజాలు

1. ఖనిజాల నెలవంక అని దేనిని పిలుస్తారు?
   ఎ. చోటానాగపూర్ పీఠభూమి
   బి. రాంచి పీఠభూమి
   సి. హజిరాబాగ్ పీఠభూమి
   డి. భాగల్ ఖండ్ పీఠభూమి
2. ఈ క్రింది వానిలో రాగి ఖనిజానికి ప్రసిద్ధి చెందినది ఏది?
   ఎ. కోలార్ బి. రూర్కెలా
   సి. ఖేత్రి డి. బొకారో
3. భారతదేశంలో పెద్ద ఎత్తున సిమెంట్ ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
   ఎ. బీహార్ బి. తమిళనాడు
   సి. కర్ణాటక డి. ఆంధ్రప్రదేశ్
4. భారతదేశంలో ఖనిజ నిల్వల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం?
   ఎ. ఒడిస్సా బి. పశ్చిమబెంగాల్
   సి. ఉత్తరప్రదేశ్ డి. జార్ఖండ్
5. భారతదేశంలో వజ్రాల గనులకు ప్రసిద్ధి చెందినది?
   ఎ. కోలార్ బి. పన్నా
   సి. సింగ్భం డి. కుద్రేముఖ్
6. రూర్ ఆఫ్ ఇండియా అని ఏ ప్రాంతానికి పేరు?
   ఎ. చోటా నాగపూర్ పీఠభూమి
   బి. దక్కన్ పీఠభూమి
   సి. హిమాలయాల పీఠభూమి
   డి. మాల్వా పీఠభూమి
7. మైకా ఎగుమతిలో ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న దేశం
   ఎ. చైనా బి. రష్యా
   సి. భారతదేశం డి. ఫ్రాన్స్
8. జతపరచండి

| గని | ఖనిజం |
|---|---|
| 1. బైలదిల్లా | ఎ. రాగి |
| 2. హుట్ట | బి. ఇనుము |
| 3. రాణిగంజ్ | సి. బంగారం |
| 4. ఖేత్రి | డి. బొగ్గు |

   ఎ. 1-ఎ,2-బి,3-సి,4-డి
   బి. 1-సి,2-డి,3-బి,4-ఎ
   సి. 1-డి,2-ఎ,3-సి,4-బి
   డి. 1-బి,2-సి,3-డి,4-ఎ
9. క్రింది వానిలో ఏ ఖనిజాన్ని 'నోబుల్ ఖనిజం' అని పిలుస్తారు?
   ఎ. రాగి బి. బంగారం
   సి. వెండి డి. కంచు
10. ఒడిషాలోని 'సుకిండా' క్రింది వానిలో దేనికి ప్రసిద్ధి?
   ఎ. బొగ్గు బి. బాక్సైట్
   సి. క్రోమైట్ డి. కంచు
11. ఏ రాష్ట్రాన్ని రూర్ ఆఫ్ సౌత్ ఇండియా అని పిలుస్తారు?
   ఎ. కర్ణాటక బి. తమిళనాడు
   సి. గోవా డి. ఒడిషా
12. బంగారు ద్రవముగా పిలుస్తున్నటువంటి ఖనిజం?
   ఎ. సహజ వాయువు బి. డిజిల్
   సి. కిరసనాయిల్ డి. పెట్రోల్
13. సాగర్ సామ్రాట్ అనేది
   ఎ. ఇది ఒక హెలికాప్టర్
   బి. ఇది ఒక చమురుబావి
   సి. ఇది ఒక ఇనుపక్షేత్రం
   డి. ఇది ఒక క్షిపణి
14. ఎర్రబంగారం అని దేనిని పిలుస్తారు?
   ఎ. వెండి బి. బంగారం
   సి. రాగి డి. ఇత్తడి
15. ఏ ఖనిజం ఆధునిక నాగరికతకు వెన్నముక లాంటిది?
   ఎ. ఇనుము బి. ఇత్తడి
   సి. బంగారం డి. రాగి




16. ఇత్తడి వస్తువులను జింక్ పూతతో పూయడాన్ని ఏమంటారు?
   ఎ. వల్కనైజేషన్ బి. గాల్వనైజేషన్
   సి. పెంట్లోటైట్ డి. అర్జంటైట్
17. అద్దం హార్డ్‌నెస్ కోసం ఉపయోగపడే ఖనిజం?
   ఎ. బాక్సైట్ బి. బంగారం
   సి. యురేనియం డి. మైకా
18. ఏ ఖనిజాన్ని సౌరశక్తి గిడ్డంగిగా పిలుస్తారు?
   ఎ. సిమెంట్ బి. రాగి
   సి. బొగ్గు డి. చమురు
19. క్రింది వానిలో పసుపు వర్ణంలో ఉన్న ఖనిజం?
   ఎ. యురేనియం బి. థోరియం
   సి. జిప్సం డి. సహజవాయువు
20. కర్ణాటకలోని బల్లారి,చిక్ మంగుళూరు దేనికి ప్రసిద్ధి?
   ఎ. బంగారం బి. ఇనుము
   సి. రాగి డి. యురేనియం
21. విశ్వ ఖనిజం అని దేనిని పిలుస్తారు?
   ఎ. ఇనుము బి. బంగారం
   సి. బాక్సైట్ డి. రాగి
22. భారతదేశంలో మొట్టమొదటిసారిగా సహజ వాయువును ఎక్కడ కనుగొన్నారు?
   ఎ. శ్రీనగర్ బి. సిమ్లా
   సి. డెహ్రాడూన్ డి. జ్వాలాముఖి
23. భారత్ నుండి ఇనుప ఖనిజంను అధికంగా ఏ దేశం దిగుమతి చేసుకుంటున్నది?
   ఎ. జపాన్ బి. చైనా
   సి. రష్యా డి. యుఎస్ఏ
24. ప్రపంచంలో నాణ్యమైన బెరైటీస్ నిల్వలు ఎక్కడ ఉన్నాయి?
   ఎ. మంగంపేట బి. కడప
   సి. ఆంధ్రప్రదేశ్ డి. పైవన్నీ
25. భారతదేశంలో మొదటి ముడి చమురు బావి ఏది?
   ఎ. దిగ్బాయి బి. బొంగైగావ్
   సి. నారిమన్ డి. సరస్వతి

**జవాబులు :**

1)ఎ, 2)సి, 3)బి, 4)డి, 5)బి, 6)ఎ, 7)సి, 8)డి, 9)బి, 10)సి, 11)ఎ, 12)డి, 13)బి, 14)సి, 15)ఎ, 16)బి, 17)డి, 18)సి, 19)ఎ, 20)బి, 21)సి, 22)డి, 23)ఎ, 24)డి, 25)ఎ



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

1Q. Select the related word from the given alternatives. Window : Pane : : Book : ?
(A) Cover (B) Novel
(C) Page (D) Glass
Solution: (C) Page
Explanation:A window is made of panes; a book is made of pages.

2Q. Select the related word from the given alternatives. Cot : Mattress : : Floor : ?
(A) Tiles (B) Carpet
(C) Bedspread
(D)Curtain
Solution: (B) Carpet
Explanation:A mattress is laid on a cot; a carpet is laid on a floor.

3Q. Select the related word from the given alternatives. Salt : Hypertension : : Sugar : ?
(A) Diabetes
(B) Cholesterol (C) Sweet
(D) Dehydration
Solution: (A) Diabetes
Explanation:Excess salt can lead to hypertension; excess sugar can lead to diabetes.

4Q. Select the related word from the given alternatives. Prologue : Epilogue : : Dawn : ?
(A ) Evening
(B) Twilight (C) Morning
(D) Dusk
Solution: (D) Dusk
Explanation:A prologue comes at the beginning and an epilogue at the end; similarly,
dawn is the beginning of the day and dusk is the end

5Q.Histogram : Bar Chart : : Calligraphy : ? Select the related word from the given alternatives.
(A) Call-history
(B) Hand writing
(C) Video call
(D) Typewriting
Solution: (B) Hand writing
Explanation:A histogram is a type of bar chart; calligraphy is a type of hand-writing.

6Q.Temple : Ear ; Shoulder : Hand : Gum : ? Select the related word from the given alternatives.
(A) Tongue (B) Lip
(C) Tooth (D) Vein
Solution:(C) Tooth
Explanation:A temple is part of the head near the ear; a shoulder is part of the body near
the hand; gum is part of the mouth near the tooth

7Q. Select the related word from the given alternatives. Pea-hen : Pea-cock : : Bitch : ?
(A) Dog (B) Wolf
(C) He-elephant
(D) Mongoose
Answer: (A) Dog
Explanation:A pea-hen is the female of a pea-cock; a bitch is the female of a dog.

8Q. Select the related number from the given alternatives. 12 : 90 : : 16 : ?
(A)108 (B)120
(C) 256 (D)112
Solution:(B) 120
Explanation:The relationship is that $12 \times 7.5 = 90$.
Similarly, $16 \times 7.5 = 120$.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# AP TET -2025 Special బయాలజీ ప్రిపరేషన్ ప్లాన్

**AP TET PAPER-2 A బయాలజీలో 20 మార్కులకు ప్రశ్నలుంటాయి. సైన్స్ అభ్యర్థులు బయాలజీ లో మంచి స్కోర్ చేయడానికి ఏఏ టాపిక్స్ ప్రిపేర్ కావాలి, ఏ పాఠ్య పుస్తకాలు చదవాలి, కంటెంట్, మెథడాలజీ విభాగాలలో మంచి స్కోరు సాధించటం ఎలా వంటి అంశాలను తెలుసుకుందాం...**

- AP TET PAPER-2 Aబయాలజీలో కంటెంట్ = 16 మార్కులు మెథడాలజీ= 4 మార్కులకు ప్రశ్నలుంటాయి.
- మ్యాథ్స్ & సైన్స్ టెట్ పేపర్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు బయాలజీ లో ఈ టాపిక్స్ చదివితే కంటెంట్ లో 16/16 మార్కులు సులభంగా పొందవచ్చు.
- బయాలజీ అభ్యర్థులు కు కొంత వరకు ఉపశమనం పొందినట్లే గతంలో బయాలజీ కీ తక్కువ మార్కులు టెట్ లో ఉండేవి ఇందులో మళ్ళీ టెట్ కోసం ఫిజిక్స్, కెమిస్ట్రీ,మ్యాథ్స్ కు అధికంగా మార్కులు ఉండేవి.
- ప్రస్తుతం 2025 టెట్ సిలబస్ లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ సబ్జక్ట్స్ సమానం గా మార్కులు కేటాయించడం జరిగింది. కావున సైన్స్ విభాగం లో ఫిజిక్స్ మరియు బయాలజీ మొత్తం=40 మార్కులు ఇవ్వడం జరిగింది. కావున సైన్స్ అభ్యర్థులు కు ఇది చాలా గొప్ప అవకాశం టెట్ లో మంచి స్కోర్ చేయడానికి.
- టెట్ స్కోర్ కు DSC పరీక్షల లో ప్రత్యేక వెయిటజి ఉంది కావున సైన్స్ అభ్యర్థులు కొంత వరకు ఈసారి టెట్ లో మంచి స్కోర్ చేయడానికి అవకాశం లభించింది.
- ముఖ్యంగా సైన్స్ అభ్యర్థులు బయాలజీ లో ఈ టాపిక్స్ టెట్ కు ప్రిపేర్ అయితే చాలు.

**బయాలజీ సిలబస్ అంశాలు టెట్-2025 :**

- సజీవుల లక్షణాలు మరియు ఆవాసాలు
- శరీర కదలికలు
- జీవుల మౌలిక ప్రమాణం
- కణం నిర్మాణం విధులు
- జంతు కణజలాలు, వృక్ష కణజలాలు
- సూక్ష్మ జీవులు - స్నేహితులు, శత్రువులు
- పంట ఉత్పత్తులు యాజమాన్య పద్ధతులు
- ఆహార వనరులు లో అభివృద్ధి
- ఆహారం లోని అంశాలు
- మొక్కల గురించి తెలుసుకోవడం మొక్కల్లో పోషణ
- మొక్కలలో ప్రత్యుత్పత్తి
- మొక్కలు మరియు జంతువులు రవాణా




- మొక్కలు జంతువుల సంరక్షణ
- మన పర్యావరణం
- అడవులు మన జీవన ఆధారం
- జంతువులలో పోషణ, జీవులో శ్వాసక్రియ, జీవక్రియలు
- జంతువులలో ప్రత్యుత్పత్తి, నియంత్రణ మరియు సమన్వయం
- కౌమర దశ, అనువంశికత
- వాయు జల కాలుష్యం, మురుగు నీటి కథ
- 6 వ తరగతి నుండీ 10 వ తరగతి వరకు 2025-26 అకాడమీ పాఠ్య పుస్తకాలు ను ఆధారంగా టెట్ లో ప్రశ్నలు ఇవ్వడం జరుగుతుంది కావున అభ్యర్థులు మొదట అకాడమీ పాఠ్య పుస్తకాలు కు అధిక ప్రాధాన్యం ఇవ్వడం మంచిది.
- అకాడమీ పాఠ్య పుస్తకం లో ఇచ్చిన అంశాలు లో ముఖ్యమైన పాయింట్స్ ను నోట్స్ రాసుకుంటు చదివితే చాలా ఎక్కువ ఉపయోగం ఉంటుంది. పరీక్షలు చివరి దశలో రివిజన్ చేయడానికి మీరు రాసుకున్న నోట్స్ చాలా ఉపయోగపడుతుంది.
- టెట్ పరీక్షలు డిసెంబర్ 10 నుండీ ఆన్లైన్ విధానం లో రెండు షిఫ్ట్ లో నిర్వహించడం జరుగుతుంది అని ఇప్పటికే పాఠశాల విద్య శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ లో పొందుపరిచారు . అభ్యర్థులు తక్కువ సమయం ఉంది కావున సమయం వృధా చేయకుండా చక్కని ప్రణాళిక తో పరీక్షలు సిద్ధం అవ్వండి.
- మెథడాలజీ విభాగం లో అకాడమీ పుస్తకాలును సిలబస్ అనుగుణంగా ఫాలో అవ్వడం చాలా ఉత్తమం.
- AP TET -2025 కు సంభందించ ఈసారి ఇన్ సర్వీస్ టీచర్స్ కూడా టెట్ రాయాలి కాబ్బట్టి వారు దీనిని అర్హత కోసం మాత్రమే అనుకోని ప్రశాంతం గా మీకు ఉన్న సమయం లో సైకాలజీ, తెలుగు, ఇంగ్లీష్ విభాగం లో కొంత మంచి అవగహన ఉన్న వాళ్ళు సులభంగా టెట్ క్వాలిఫై అవ్వచ్చు.
- కంటెంట్, మెథడాలజీ విభాగం మీరు గత కొన్ని సంవత్సరాలు గా మీరు అ సబ్జక్ట్స్ ను పాఠశాల స్థాయి లో విద్యార్థుల కు బోధిస్తున్నరు కావున మీ యొక్క సబ్జక్ట్స్ లో మీరు ఖచ్చితంగా మంచి స్కోర్ చేస్తారు. కావున ఎటువంటి ఆందోళన చెందకండి.
- ఏది ఏమైనా ఈసారి టెట్ చాలా ప్రత్యేకం అనే చెప్పుకోవాలి ఎందుకంటే ఒక పక్క ఉపాధ్యాయ ఉద్యోగం పొందాలి అంటే టెట్ అర్హత ఉండాలి మరో పక్క గత కొన్ని సంవత్సరాలు గా ప్రభుత్వ ఉపాధ్యా యులు గా పనిచేస్తున్న వారు కూడా ఉద్యోగం లో ప్రమోషన్ పొందాలి అనుకుంటే తప్పకుండా టెట్ లో అర్హత సాదించాలి.
- సిలబస్ ను విశ్లేషణ చేసుకొని ఎక్కువ స్కోర్ ఉన్న సబ్జక్ట్స్ మొదట ప్రాధాన్యత ఇవ్వడం చాలా మంచిది.
- పరీక్షలు కేవలం 45 రోజులు సమయం మాత్రమే ఉంది అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా ప్రిపేర్ అయితే తప్పకుండా మీరు అనుకున్న లక్ష్యం సాధించినట్లే.
- AP TET -2025 రాబోయే అభ్యర్థులు అందరికి కూడా అల్ ది బెస్ట్....



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకూ ప్రాక్టికల్ పరీక్షలు**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యలో పలు మార్పులు తీసుకువస్తున్నారు. ఇంటర్ బోర్డు చేపట్టిన కొత్త సంస్కరణలు అన్నీ 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి వస్తాయి. ఈ సంస్కరణల్లో భాగంగా ఇప్పటి వరకు కేవలం ఇంటర్ సెకండ్ ఇయర్‌లో మాత్రమే నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకూ ఇంటర్ బోర్డు నిర్వహించనుంది. దీనితో పాటు ఇంటర్ విద్యావిధానంలో మరికొన్ని మార్పులు రానున్నాయి.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌లో అన్ని సబ్జెక్టుల్లో 80 శాతం మార్కులను రాత పరీక్షకు, మిగిలిన 20 శాతం మార్కులు ఇంటర్నల్ పరీక్షలకు కేటాయిస్తారు. ప్రస్తుతం ఇంగ్లిష్ సబ్జెక్టుకు మాత్రమే ఇంటర్నల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇకపై సంస్కృతం, తెలుగు, గణితం, సోషల్ వంటి అన్ని సబ్జెక్టులకు ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నారు. అలాగే ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు కూడా ఇంటర్నల్ మార్కులు కేటాయిస్తారు. ప్రస్తుతం ఎంపీసీ గ్రూపులో ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు 30 చొప్పున ప్రాక్టికల్స్‌కు మార్కులు కేటాయిస్తున్నారు. ఇకపై ఫస్ట్ ఇయర్‌లో ఒక సబ్జెక్టుకు 15, సెకండ్ ఇయర్‌లో 15 మార్కులకు ఈ ప్రాక్టికల్స్ మార్కులను నిర్వహిస్తారు. బైపీసీ గ్రూపులో ఒక్కో సబ్జెక్టుకు 30 చొప్పున నాలుగు సబ్జెక్టులకు 120 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇప్పటి వరకూ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు లేకపోవడం వల్ల ఏకంగా ఏడాది మొత్తం ల్యాబ్‌ల వైపు వెళ్లడం లేదు. ఈ పరిస్థితిలో కొంతైనా మార్పు తెచ్చేందుకు ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే ఇంటర్‌లో ఏసీఈ అనే కొత్త గ్రూపును



ప్రవేశపెట్టనున్నారు. ఇందులో ఎకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు ఉంటాయి. ప్రస్తుతం సీఈసీ గ్రూపులో సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులు ఉంటున్నాయి. ఎకౌంటెన్సీకి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొత్త గ్రూపును తీసుకువస్తున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అలాగే ఇంటర్ సిలబస్‌లోనూ మార్పులు చేయనున్నారు. సిలబస్ తగ్గే అవకాశం ఉంది. పాఠ్య పుస్తకాల్లో కొత్తగా క్యూఆర్ కోడ్ సైతం ముద్రించ నున్నారు.

**పీజీఎల్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్**

ఎల్ఎల్ఎం కోర్సులోని సీట్ల భర్తీకి నిర్వహించే పీజీలాసెట్ తుది విడత కౌన్సెలింగ్ ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, 31 నుంచి నవంబర్ 2వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని ప్రవేశాల కమిటీ కన్వీనర్ తెలిపారు. నవంబర్ 5న సీట్లను కేటాయిస్తారు.

**మార్చి మూడో వారంలో 'పది' పరీక్షలు**

పదో తరగతి వార్షిక పరీక్షలను మార్చి 3వ వారంలో నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు నిర్వహిస్తున్నారు. అందువల్ల మార్చి 16లేదా 18 తేదీ నుంచీ పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహిస్తారు. తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజును అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 13వ తేదీలోగా ఆయా స్కూళ్ల హెడ్‌మాస్టర్లకు చెల్లించాలి. హెచ్ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14వ తేదీలోగా ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందిస్తారు.

**దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు**

దేశ వ్యాప్తంగా ఫేక్ యూనివర్సిటీల వివరాలను ఎప్పటికప్పుడు యూజీసీ ప్రకటిస్తున్నా రకరకాల పేర్లతో నకిలీ సంస్థలు పుడుతున్నాయి. దేశ వ్యాప్తంగా మొత్తం 22 నకిలీ యూనివర్సిటీలను యూజీసీ గుర్తించింది. వీటిల్లో అత్యధికంగా 9 ఢిల్లీలోనే ఉన్నాయి. ఢిల్లీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజనీరిరొ ప్రవేశాలు పొందొద్దని ఈ సంస్థ ఏ కేంద్ర లేదా రాష్ట్ర చట్టం కింద స్థాపించబడలేదని, ఇది అందించే డిగ్రీలు చెల్లుబాటు కావని యూజీసీ స్పష్టం చేసింది.

**జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ ప్రవేశాలు**

జేఎన్‌టీయూలో సెప్టెంబరులో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల పీహెచ్‌డీ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 24నుంచి 26వరకు మూడురోజుల పాటు వివిధ ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాలకు సంబంధించిన అభ్యర్థులు వారికి నిర్దేశించిన రోజుల్లో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి.

**ఎస్‌బీఐలో పీవో పోస్టుల భర్తీ**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆఫీసర్లు, క్లరికల్ కేడర్‌లలో కలిపి మొత్తం 18,000 పోస్టులను భర్తీ చేయనున్నట్లు SBI తెలిపింది. ఈ ప్రణాళికలో భాగంగానే తాజాగా పీవో నియామకాలు చేపట్టనున్నారు. ఈ పోస్టుల వివరాలకు SBI అధికారిక వెబ్‌సైట్ sbi.co.in ను చూడండి.